విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
సోమవారం 12 మే 2025

# వీరుడా మళ్లీ పుట్టాలి.. ఈ భరత గడ్డపై సేవలందించాలి

- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆకాంక్ష
- జవాన్ మురళీ నాయక్ పార్థివ దేహం ఎదుట సెల్యూట్
- అంతిమయాత్రలో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీరామ్







సత్య సాయి జిల్లా, మే 11 (అనంత ప్రభ)
భారత మాత కోసం ప్రాణాలు అర్పించిన వీరుడా.. మళ్లీ నువ్వు ఈ గడ్డపైనే పుట్టాలి.. ఈ గడ్డ కోసమే సేవలందించాలని ఆకాంక్షించారు.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్. పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి వారు మురళీ నాయక్ పార్థివదేహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. మరోసారి మురళీ నాయక్ తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీరుడా నీకు వందనం అంటూ వీడ్కోలు పలికారు. ఒకానొక సందర్భంలో పరిటాల సునీత భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న ఒక్క బిడ్డను దేశం కోసం అర్పించిన ఆ తల్లిని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని.. మరోవైపు ఆ తల్లి రోదన చూస్తుంటే బాధగా ఉ ందని ఆమె వ్యాఖ్యానించారు. మారు మూల గ్రామంలో పుట్టి ఇప్పుడు దేశమంతా కీర్తించే స్థాయికి మురళీ నాయక్ వెళ్లారంటే అది చిన్న విషయం కాదన్నారు. భారతమాత కోసం మరికొంతమంది సైనికులుగా రంగంలోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్ని రోజులు బ్రతికామన్నది కాదని.. ఎంత గొప్పగా బ్రతికామన్నదే అందరూ చర్చించుకుంటారన్నారు. ఈ రోజు మురళీ నాయక్ 25ఏళ్లకే వీరమరణం పొంది యావత్ దేశం మొత్తం కీర్తించుకుంటున్నారంటే అది ఎంత గొప్ప మరణమో మనం అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబానికి అండగా నిలిచాయని.. వారికి ఏ అవసరం ఉన్నా మా వంతు సహకారం ఉంటుందని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

## వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

పుట్టపర్తి , మే 11 (అనంత ప్రభ)
ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కళ్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. మురళీ నాయక్ స్నేహితులు, బంధువులను పరామర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ బంధువు, స్నేహితుడు రాజశేఖర్ తో జరిపిన వాట్సాప్ చాట్ ను మంత్రి పరిశీలించారు. మురళీనాయక్ జ్ఞాపకాలను ఈ సందర్భంగా బంధువులు పంచుకున్నారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

వీరజవాన్ మురళీ నాయక్ పార్థీవదేహాన్ని మోసిన మంత్రి లోకేష్

వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. మురళీ నాయక్ పార్థీవదేహాన్ని స్వ-యంగా మోసారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకుముందు ఉ దయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దుగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు

## అధికారిక లాంచనాలతో వీర జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు.. నివాళులర్పించిన మంత్రులు.. జిల్లా కలెక్టర్, ఎస్పీ



పాక్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివారం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో, పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య వీర జవాన్ అంతక్రియలు స్వగ్రామమైన కల్లి తండాలో ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర గౌరవం మంత్రులు నారా లోకేష్ ,పవన్ కళ్యాణ్ , హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని ప్రసాద్, సత్య కుమార్ సవితమ్మ , ఎంపీ ,ఎమ్మెల్యేలు పలువురు ఈ అంత్యక్రియల్లో పాల్గొని వీర జవాన్ మురళి నాయక్ నివాళులర్పించారు. జిల్లా పోలీస్ శాఖ మరియు మిలటరీ సైనిక బృందం, బ్యాండ్ వాయిద్యాలతో ఊరేగింపుగా అంత్యక్రియలు నిర్వహించే వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు.

అధికారిక లాంచనాల ప్రకారం సైనికులు మరియు పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపి కొద్దిసేపు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. అనంతరం మంత్రులు, జిల్లా కలెక్టర్ తోపాట,జిల్లా ఎస్పీ శ్రీమతి
వి.రత్న ఐపీఎస్ గారు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది సమన్వయంతో వీర జవాన్ అంత్యక్రియలు ప్రశాంతంగా ముగిసే విధంగా విధులు నిర్వర్తించారు.

జిల్లా ఎస్పీ గారు అంత్యక్రియలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమం పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన అందరికీ జిల్లా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

- భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మంత్రి
- మురళీనాయక్ పార్థీవదేవం వద్ద అంజలి ఘటించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి
- పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

పుట్టపర్తి , మే 11 (అనంత ప్రభ)
ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో
పాల్గొన్న మంత్రి సత్యకుమార్, డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత
కళ్లితండాలోని నివాసం వద్ద మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉ ంచి నివాళులర్పించిన మంత్రి సత్యకుమార్
వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసిన ప్రజలు, స్థానికులు
అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో



పాల్గొనేందుకు భారీసంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో పూర్తయిన అంత్యక్రియలు
అంతకుముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి శ్రీ లోకేష్
మంత్రులతో పాటు ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు

## యాడికి కాలువకు నీటిని విడుదల చేయండి



యాడికి, మే 11 (అనంత ప్రభ)
యాడికి కాలువకు నీటిని విడుదల చేసి బీడు భూములకు నీరు ఇవ్వాలని ఏపి రైతు సంఘము మరియు సిపిఐ నాయకుల అద్వర్యములో ఆదివారం పెద్దవడుగూరు మండలంలోని కిష్టిపాడు హెడ్ రెగ్యులేటరీ దగ్గర కంపచెట్లతో నిండిన యాడికీ కాలువను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా రైతు సంఘము ఉఫాద్యక్షులు వి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ యాడికి కాలువను దాదాపుగా 50 వేల ఎకరములకు గత 30 సంవత్సరములు క్రింద ప్రారంబించి దాదాపుగా 536 కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు కూడా నీరు రాకపోవడము చాలా అన్యాయమని, అనేక ధఫాలుగా ప్రభుత్వాలు మా-రుతున్నాయి కాని కాలువ మాత్రము 30 సంవత్సరాలైనా పూర్తీ కావడములేదు, పాలకుల మాటలు నీటిమూటలుగా అవుతున్నాయి, అనేక దఫాలుగా రైతుసంఘాలు పోరాటము చేస్తున్నాము కానీ పాలకులు మాత్రము పట్టించుకోవడము లేదు, యాడికి కాలువ పూర్తీ అయితే దాదాపుగా 40 గ్రామాలకు పైగా త్రాగునీరు, సాగునీటి బోర్లు ఊటజలాలు పుష్కలంగా ఉంటాయి, కాని కాలువపై అధికార యంత్రాంగము ఏమాత్రము దృష్టిపెట్టడమ-ులేదు, యాడికీ కాలువ మూడు దశాబ్దాలుగా పూర్తీ అవుతుందేమో అని రైతాంగము ఎదురుచూస్తున్నారు తప్ప రైతుల అశలు అడియాశలగానే మిగిలిపోతున్నది. కావున ఇప్పటికైనా యాడీకి కాలువను పునర్నిర్మాణం చేసి ఈ ఖరీఫ్ నుండినైనా యాడికీ కాలువకు నీటీని విడుదల చేయాలని ఏపి రైతు సంఘము ద్వారా డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఓబిరెడ్డి , వడుగూరు సిపిఐ మండల కార్యదర్శి పోలా రంగస్వామి, అల్లాబకాష్, గంగన్న, బి రామాంజినే-యులు, రైతులు పాల్గొన్నారు

AP 4PG 12 05 2025 MONDAY qxp_Layout 1 11-05-2025 09:35 PM Page 2



## నేడు మైపాడు - ముంబై రోడ్డు పనులకు నిట్టూరు గ్రామం వద్ద శంకుస్థాపన



యాడికి, మే 11 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామం వద్ద మైపాడు ముంబై రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమం నేటి ఉదయం 10 గంటలకు ఉంటుందని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ తదితరులు హాజరవుతారని, కావున ఈ కార్యక్రమానికి యాడికి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని తెలిపారు

## సర్పంచ్ చెన్నయ్య కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, రూరల్ మే11 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ బోయకాటి చెన్నయ్య కుమార్తె వివాహానికి ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇప్పేరు నారాయణరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే



కూడేరు, మే 11 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి భౌతిక కాయనికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నారాయణరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు.నారాయణరెడ్డి మండలంలోని రైతు సమస్యల మీద నిరంతరం పోరాటం చేసేవాడిని నారాయణరెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ మండల కన్వీనర్ ఇప్పేరు కేశన్న , జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, ఎంపీటీసీ రమేష్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులులు



శింగనమల, మే 11 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రంలో ఆత్మ రామాలయం గుడి దగ్గర అంబేద్కర్ వరకు ర్యాలీతో ఇవాళ కోవతులతో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న జలాపురం ఓబులేసు ఆధ్వర్యంలో

భారత్,పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భాగంగా పాకిస్తాన్ శత్రు మూకలను అంతమందించడంలో వీరమరణం పొందిన వీరజవాన్ శ్రీ మురళి నాయక్ మరణాన్ని దేశం ఎన్నటికీ మర్చిపోదు.జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడి వీరమరణం పొందిన భారతదేశ జవాన్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండా గ్రామానికి చెందిన శ్రీ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులర్పించి,వారి తల్లిదండ్రులు శ్రీమతి జ్యోతిబాయ్ శ్రీరామ్ నాయక్ మరియు ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,వారి కుటుంబానికి,బంధుమిత్రులకు మనోధైర్యం కలిగేలా భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు సింగనమల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న జల్లాపురం ఓబులేసు. తెలియజేశారు. అలాగే దేశ నలుమూలల ఇతర రాష్ట్రాల నుంచి భారత్,పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన వీర జవాన్లందరికీ ఘన నివాళి తెలియజేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము కరెంటు నల్లప్ప.మురళి సింగనమల ఎస్సీ కాలనీ యూత్ తెలియజేశారు

## ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన





యాడికి, మే 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో ఆదివారం విశాలాక్షి సేవ ట్రస్ట్, పి.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన 86 మందికి వైద్యులు సందీప్ రెడ్డి, నరేంద్ర, సాంబ వైద్య పరీక్షలు నిర్వహించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ తాడపత్రి బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి, ఏబీమ్ రవికుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ లింగం చంద్రశేఖర్, డిస్టిక్ మెడికల్ వింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ, మురళి, శివ కోటి, రవి, శివ, హరి, పేరం పరమేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, ఓబులేసు, శేఖర్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు

## అమరుడైన మురళి నాయక్ కు నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు



యాడికి, మే 11 (అనంత ప్రభ)

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్ర స్థావరాలను అంతమొందించేందుకు భారత్ త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన అగ్ని వీర్ జవాన్ శ్రీ మురళి నాయక్ కు యాడికి మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ శత్రుదేశం పైన వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు అన్ని విధాలా శక్తిని కలిగించాలని కోరారు. మొన్న ఉగ్రదాడిలో మధుసూదనరావు నేటి యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ ఇద్దరు కూడా జనసేన మద్దతు దారులేనని జనసేన కుటుంబం నుండి ఇరువురిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఇందుకు కారణమైన ఉగ్రవాదులను వారి స్థావరాలను ముట్టుపెట్టిన భారత త్రివిధ దళాలకు సెల్యూట్ చేశారు ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకుని తమ దేశంలోని ఉగ్రవాదాన్ని అంతం చేయాలని లేకపోతే భారత సైన్యం చేతిలో పాకిస్తాన్ ప్రపంచ పటం నుండి తుడిచిపెట్టుకుపోవడం తద్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జాకీర్, దస్తగిరి, వెంకటేష్, మధు ఆచారి, గుండ్ల శివ, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు

## దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించిన తోట ఓబులేసు



శింగనమల, మే 11 (అనంత ప్రభ)

భారత్,పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భాగంగా పాకిస్తాన్ శత్రు మూకలను అంతమందించడంలో వీరమరణం పొందిన వీరజవాన్ శ్రీ మురళి నాయక్ మరణాన్ని దేశం ఎన్నటికీ మర్చిపోదు.జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడి వీరమరణం పొందిన భారతదేశ జవాన్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండా గ్రామానికి చెందిన శ్రీ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులర్పించి,వారి తల్లిదండ్రులు శ్రీమతి జ్యోతిబాయ్ శ్రీరామ్ నాయక్ మరియు ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,వారి కుటుంబానికి,బంధుమిత్రులకు మనోధైర్యం కలిగేలా భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు,యువ నాయకుడు తోటరామమోహన్ తెలియజేశారు. అలాగే దేశ నలుమూలల ఇతర రాష్ట్రాల నుంచి భారత్,పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన వీర జవాన్లందరికీ ఘన నివాళి తెలియజేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు తోట ఓబులేసు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంత రూరల్, మే 11 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం లోని అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామానికి చెందిన టి.ఎర్రిస్వామి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి టి.ఎర్రిస్వామి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన వాలంటరీ వెంకటేష్ తండ్రి పెద్దన్న అనార్యోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా పెద్దన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన వరిమడుగు శివారెడ్డి కొడుకు సుమంత్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు%ొ%విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సుమంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక హెూమాలను నిర్వహించిన ఈవో





- దేశ రక్షణ కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన వీరజవాన్
- వీరజవాన్ మురళి నాయక్ ఆత్మ శాంతి చేకురేలా
- మృత్యుంజయ హెూమం, దుర్గా హెూమం, సుదర్శన హెూమలు నిర్వహణ
- జవాన్ మురళి నాయక్ ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆలయ ఈవో
- శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం విశేష ప్రజలు

ఆత్మకూరు మే 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం విశిష్టమైన దినం కావడంతో స్వామివారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహా-మంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించారు. అనంతరం దేశ రక్షణ కోసం శత్రుదేశంతో జరుగుతున్న యుద్ధంలో విజయం సాధించాలని దేశ సరిహద్దు ప్రాంతాల్లో విరోచితంగా పోరాడుతున్న సైన్యానికి అత్యంత ధైర్య సాహసాలు కనబరిచే విధంగా వారికి బుద్ధిబలం బుద్ధిబలం ఆ భగవంతుడు ప్రసాదించాలని సంకల్పం తో భక్తులు అందరిచేత సంకల్పం చేయించి సామూహికంగా విశేషమైన దుర్గా హెూమం, మహా సుదర్శన హెూమం మృత్యుంజయ హెూమం నిర్వహించడమైనది, అదేవిధంగా దేశ రక్షణ కోసం తన ప్రాణలు సైతం త్యాగం చేసిన మురళి నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ప్రగాఢ సాన-ుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



శింగనమల, మే 11 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 2001 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు పండిత్ శ్రీనివాసులు దివాకర్ రెడ్డి మునిస్వామి శేఖర్ రాంభూపాల్ రెడ్డి ఉపాధ్యాయులు హాజరయ్యారు

అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన 25 సంవత్సరాల తర్వాత చేసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు వచ్చిన గుర-ువులకు శాలబాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు వారు చేస్తున్న పనులు గురించి ఇది నిర్వహణల గురించి చర్చించుకున్నారు 25 ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనంద భాష్పాలు కార్చారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్నేహభావాలతో ఆత్మీయంగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు

## వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, మే 11 (అనంత ప్రభ)

దేశం రక్షణలో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ మృతదేహానికి ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించిన అంత్యక్రియలలో ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గారు, మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి నివాళులర్చిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాలుగోన్నారు.

## వైఎస్సార్ కృషితోనే హంద్రీ-నీవా పూర్తి



ఉరవకొండ, మే 11 (అనంత ప్రభ)

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితోనే హంద్రీ%-%నీవా మొదటి దశ పనులు 90 శాతం పూర్తి చేసి జీడిపల్లి వరకు నీటిని తీసుకురాగలిగారని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శనివారం వజ్రకరూరు మండలం కొనకొండ్లలోని స్వగృహంలో ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు. ఛాయాపురం వద్ద సీఎం చంద్రబాబు ప్రజావేదిక సాక్షిగా హంద్రీ%-%నీవాకు సంబంధించి అసత్యాలు చెప్పారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ 40 టీఎంసీల సామర్థ్యంతో హంద్రీ%-%నీవా పనులు చేపట్టారన్నారు. గత వైఎ-స్సార్‌సీపీ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హంద్రీ%-%నీవా కాలువ నీటి సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచుతూ నిర్ణయించారన్నారు. దీనికి సంబందించి టెండర్లు కుడా పూర్తి చేశారని, పనులు ప్రారంభించే సమ-యంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. హంద్రీ%-%నీవాకు 60 నుంచి 70 టీఎంసీలు రావాలంటే కాలువను క్రమం తప్పకుండా వెడల్పు చేయాల్సి ఉ ంటుందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి దశలో వెడల్పు చేస్తాం, రెండో దశ పనుల్లో కాలువకు లైనింగ్ చేస్తామంటే ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాయలసీమకు సమృద్ధిగా కృష్ణాజలాలు అందాలంటే మొదటి ఫేజ్‌లో 10వేల క్యూసెక్కులతో కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. రెండో విడతలో లైనింగ్ పనులు చేపట్టే బదులు ఆ నిధులతో కాలువ వెడల్పు చేస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అనంతపురం జిల్లాపై అపారమైన ప్రేమే ఉంటే కేంద్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన ఎయిమ్స్‌ను మంగళగిరికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. దీంతో పాటు కర్నూలుకు మంజూరైన లా యూనివర్సిటీని ఇతర ప్రాంతానికి తరలించి రాయలసీమకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

## దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి





కూడేరు, మే 11 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మండల విద్యా కార్యాలయానికి ఎదురుగా ఉన్నటువంటి ఎస్ టి కాలనీ (తాండ) వాసులు ఆదివారం రోజున శ్రీ మారెమ్మ దేవత అమ్మవారి సన్నిధిలో వీరజవాన్ మురళి నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని ప్రత్యేక పూజలు నిర్వహించి రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. అనంతరం దేశ రక్షణ కోసం విరోచితంగా పోరాడి తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన కల్లీ తాండ మురళి నాయక్ కు ఘన నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.







# ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హోటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

# మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ
ఓట్స్ - రెండు స్పూన్లు
మామిడిపండు - ఒకటి
చియా సీడ్స్ - ఒక స్పూన్
నీళ్లు - ఒక గ్లాసు

తయారీ ఇలా
1. స్టవ్ మీద కళాయియి పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్
లేత కొబ్బరి - 50 గ్రాములు
కొబ్బరి పాలు - అర గ్లాసు
ఓట్స్ - అర కప్పు
మామిడిపండు ముక్కలు - అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు - గుప్పెడు
తేనె - ఒక స్పూను
యాలకుల పొడి - చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్
వర్జిన్ ఆలివ్ ఆయిల్ - ఒక స్పూను
పాలకూర - గుప్పెడు
మామిడిపండు - ఒకటి
తేనె - ఒక స్పూను
మిరియాల పొడి- చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్ ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.
ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.



# దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం, నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ



ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..
ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర-ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది.
కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయై. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

◉ ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

◉ శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.

◉ కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

◉ బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# ఒళ్లంతా గులాబీలతో కవర్ చేస్తూ.. కిల్లింగ్ లుక్స్‌లో మిల్కీబ్యూటీ!





ఈ జనరేషన్‌లో 20 ఏళ్లకు పైగా ఓ హీరోయిన్ కెరీర్ కొనసాగించడమంటే అది అసాధ్యమనే చెప్పాలి. రెండు దశాబ్ధాల పాటు ఇండస్ట్రీలో ఉండటమే కాదు.. ఇప్పటికీ స్టార్‌గా కొనసాగడం కొందరికే చెల్లింది . వారిలో నయనతార, అనుష్క, త్రిష, కాజల్ అగర్వాల్ వంటి కొందరికీ సాధ్యమైంది. ఈ కోవలోకే వస్తారు మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా. 15 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికీ స్టార్ డమ్‌ను నిలబెట్టుకుని అగ్రనటిగా కొనసాగుతున్నారు.

2005లో హిందీలో చాంద్ సా రోషన్ చెహ్రా సినిమాతో వెండితెరపై అడుగుపెట్టిన తమన్నా.. అదే ఏడాది తెలుగులో శ్రీ సినిమా ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. తెలుగుతో పాటు కోలీవుడ్‌లోనూ అడుగుపెట్టి అక్కడా స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. 20 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషల్లో నటించారు తమన్నా భాటియా. ఈ ఏడాది ఇప్పటికే ఓదెల 2, రైడ్ చిత్రాలతో అలరించిన మిల్కీ బ్యూటీ ప్రస్తుతం రేంజర్, నో ఎంట్రీ 2, ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రోహిత్ శెట్టి చిత్రాల్లో నటిస్తున్నారు. ఇవన్నీ కూడా హిందీ సినిమాలు కాగా.. ఆమె సౌత్‌ను పక్కనపెట్టేసి పూర్తిగా బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్లుగా కనిపిస్తోంది.

ఐటెం సాంగ్స్‌కు కేరాఫ్‌గా హిందీలో హీరోయిన్ అయినా, గెస్ట్ రోల్ అయినా , ఐటెం సాంగ్ అయినా వెంటనే ఓకే చెప్పేస్తున్నారు. గతేడాది స్త్రీ 2లో తమన్నా చేసిన ఐటెం సాంగ్ యూత్‌ను ఊపేయగా తాజాగా రైడ్‌లో ఆమె చేసిన నషా సాంగ్ కూడా మంచి ఆదరణ దక్కించుకుంటోంది. గత పాటలతో పోలిస్తే రైడ్ 2లో తమన్నా అందాలు, స్టెప్స్, లుక్స్ ఉండటంతో కుర్రాళ్లను ఊపేస్తోంది. దీంతో ఐటెం సాంగ్స్‌కు తమన్నా కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఐదు నిమిషాల సాంగ్ కోసం తమన్నా కూడా భారీ మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు.

విజయ్- తమన్నాల బ్రేకప్

ఈ ఏడాది తమన్నా భాటియా పెళ్లి పీటలెక్కుతారని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా ప్రియుడితో విడిపోయి షాకిచ్చింది మిల్కీ బ్యూటీ. గత కొద్దిరోజులుగా భారతీయ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది తమన్నా - విజయ్ వర్మ బ్రేకప్. గత కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట బ్రేకప్ చెప్పుకోవడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరి మధ్య మనస్పర్ధలకు, దూరానికి దారి తీసిన కారణాలు ఇంత వరకు తెలియరాలేదు. కానీ ఎవరికి నచ్చిన విధంగా వారు కథలు అల్లేస్తున్నారు. కళ్యాణ్‌రామ్ మూవీకి లాభమెంత? నష్టమెంత? హాట్ హాట్ ఫోటో షూట్‌లతో తమన్నా వైరల్ పెళ్లి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అవ్వాలని తమన్నా నిర్ణయించుకోగా.. విజయ్ మాత్రం కెరీర్‌పై ఫోకస్ చేయాలని డిసైడ్ అవ్వడమే వీరి బ్రేకప్‌కు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రియుడితో విడిపోయిన తర్వాత ఆ బాధ నుంచి త్వరగానే కోలుకున్న తమన్నా తిరిగి తన సినిమాలు, షూటింగ్స్ ఇతర కార్యక్రమాలపై ఫోకస్ పెట్టారు. వరుసపెట్టి ప్రాజెక్ట్‌లకు సైన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తమన్నా భాటియా ఎప్పటికప్పుడు ఫోటోలు, వీడియోలు, ఇతర వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఉంటారు. ఇక హాట్ హాట్ ఫోటో షూట్‌లతో ఆమె కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తారు. తాజాగా గులాబీల ప్రింటింగ్‌తో ఉన్న మోడ్రన్ ఔట్‌ఫిట్ ధరించిన తమన్నా .. కిల్లింగ్ లుక్స్‌తో చంపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలను తమన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్ధలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-న్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# రెట్రో మూవీ రివ్యూ అండ్ రేటింగ్


స్మగ్లింగ్ కార్యకలాపాలు నిర్వహించే పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ తిలక్ (జోజు జార్జ్) దత్త పుత్రుడు పారివేల్ కన్నన్ (సూర్య). తండ్రి కోసం క్రిమినల్ వ్యవహారాల్లో భాగమౌతాడు. కానీ రుక్మిణి (పూజా హెగ్డే)తో ప్రేమలో పడిన తర్వాత మాఫియా, స్మగ్లింగ్ యాక్టివిటీస్ వదిలేయాలని నిర్ణయించుకొంటాడు. కానీ పెంపుడు తండ్రి తిలక్ కావాల్సిన గోల్డ్ ఫిష్ సమాచారం పారివేల్ వద్ద ఉంటుంది. ఈ క్రమంలో అరెస్ట్ అయిన పారివేల్ జైలు నుంచి తప్పించుకొంటాడు. తనపై కోపంతో వదలేసి వెళ్లిన రుక్మిణి ఆచూకీ కోసం వెతుకులాట మొదలుపెడుతాడు.

పారివేల్‌ను తిలక్ ఎందుకు దత్తత తీసుకొన్నాడు? క్రిమినల్ వ్యవహారాలను వదిలేయాలని అనుకొన్న తర్వాత ఎదురైన పరిస్థితులేమిటి? పెంపుడు తండ్రి తిలక్ కోరుకొంటున్న గోల్డ్ ఫిష్ ఏంటి? గోల్డ్ ఫిష్ వివరాలు పారివేల్ నుంచి సేకరించడానికి మాఫియా వర్గాలు ఎలాంటి ప్రయత్నాలు చేశాయి? రుక్మిణి ఆచూకీ దొరికిందా? మైఖేల్ (విధు) టార్గెట్ ఏంటి? అండమాన్‌లో బానిసలుగా మారిన ప్రజల ముఖాల్లో చిరు నవ్వులు చిందించాలని పారివేల్ అనుకొన్న లక్ష్యాన్ని సాధించాడా? అనే ప్రశ్నలకు సమాధానమే రెట్రో సినిమా కథ. రెట్రో స్క్రిప్ట్ విషయానికి వస్తే.. మూడు నాలుగు లేయర్లుగా మంచి పాయింట్స్ స్టోరీలో కనిపిస్తాయి. కానీ వాటిని అన్నింటిని దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కిచిడి చేయడంతో గందరగోళమే క్రియేట్ అయింది. రకరకాల అంశాలు సరిగా లేకపోవడంతో కథ ఎటుపోతుంది? పాత్రలు ఎందుకు అలా బిహేవ్ చేస్తున్నాయి? వారి మధ్య పోరాటానికి టార్గెట్ ఏమిటనే క్లారిటీ లేకపోవడంతో ప్రేక్షకుడికి ఏం చూస్తున్నామో అర్థం కాని పరిస్థితి. క్లైమాక్స్‌లో కథ సారాంశాన్ని చెప్పిన తీరు ఒక్కటే కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది.

థ, కథనాలతో ప్రేక్షకుడిని మెప్పించడంలో దర్శకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ ఫెయిల్ అయినప్పటికీ.. సూర్య తన స్క్రీన్ ప్రజెన్స్‌తో సినిమాను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. పారివేల్ పాత్రలో ఉండే డిఫరెంట్ వేరియేన్స్‌ను చక్కగా చూపించాడు. గ్యాంగ్‌స్టర్‌గా, భార్య ప్రేమ కోసం తపించే భర్తగా ఆకట్టుకొనే విధంగా పెర్ఫార్మ్ చేశాడు. ఇక పూజా హెగ్డే విషయానికి వస్తే.. రోల్ లెంగ్త్ ఎక్కువగా ఉన్నా కానీ.. సినిమాలో ఇంపాక్ట్ ఉండదు. నటించడానికి స్కోప్ లేని డీ గ్లామరైజ్డ్ క్యారెక్టర్‌లో కనిపించింది. ఒక్క పాటలో తప్ప ఏ సీన్‌లో కూడా ఎట్రాక్టివ్‌గా అనిపించదు. జోజు జార్జ్, విధు, ప్రకాశ్ రాజ్ పర్వాలేదనిపిస్తారు.

కథలో విషయం లేనప్పుడు, పస లేనప్పుడు సాంకేతిక విభాగాల పనితీరు కూడా డీలా పడుతాయనే విషయాన్ని రెట్రో మరోసారి స్పష్టం చేసింది. బేసిగ్గా కథలో వేగం, ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ లేకపోవడం వల్ల మ్యూజిక్, సినిమాటోగ్రఫి, ప్రొడక్షన్ వాల్యూస్ కూడా ఎలివేట్ కాకుండా పోయాయి. సంతోష్ నారాయణ్ తన వంతుగా బీజీఎంతో న్యాయం చేసే ప్రయత్నం చేశాడు. శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రఫి బాగుంది. అండమాన్ ప్రాంతాల్లో సీనిక్ బ్యూటీని చక్కగా కెమెరాల బంధించాడు. జ్యోతిక, సూర్య అనుసరించిన నిర్మాణ విలువలు హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. రెట్రో గురించి ఓవరాల్‌గా చెప్పాలంటే.. కథ, కథనాలు, పాత్రల డిజైన్ పరంగా కార్తీక్ సుబ్బరాజు పూర్తిగా విఫలమయ్యాడు. సూర్య, పూజా హెగ్డే, జోజు, ప్రకాశ్ రాజ్, నాజర్ లాంటి ఆరిస్టులను సరిగా వాడుకోలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తుంది. క్రైమ్, లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ ఉన్నా గ్యాంగ్‌స్టర్ డ్రామా. సూర్య, పూజా హెగ్డే అభిమానులకు ఈ సినిమా నచ్చే అవకాశం ఉంది. ఎక్కువ అంచనాలు పెట్టుకొని వెళ్తే కొంత నిరాశ చెందవచ్చు. కాబట్టి సూర్య పెర్ఫార్మెన్స్‌ను ఎక్స్‌పీరియెన్స్ చేయాలనే మూడ్‌లో వెళ్లండి.. కాస్త రిలీఫ్ ఉంటుందేమో






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com